మూడులో ఉందో, లేక రెండు (అంటే నాలో)లో ఉందో లోపం తెలియదు కాని, ఎ. ఎమ్. సి. కి- గణితశాస్త్రానికి ఎంత చచ్చినా పొత్తు కుదరడం లేదు.

మూడు+మూడు=సున్న.
మూడు+మూడు+రెండు=సున్న!

మూడు మరి రెండు (అంటే నాతో) తో దాదాపు రెండు రోజులు సహజీవనం నెరపింది. దానివల్ల మూడు సున్న అయింది.

అందుచేత మూడు+మూడు+రెండు+రెండు=కూడా సున్నయేకదా? మూడు 3 (అంటే మూడు టు ది పవర్ ఆఫ్ మూడు)= కూడా సున్న.

రెండు అలా కాదు.

రెండుకి చెవులు వినపడవు. కళ్ళు కనపించవు. పళ్ళు లేవు. రెండు, నామమాత్రావశిష్టమైన ప్రాణి. ఇంకా రెండు నెలలు బ్రతికి ఉంటే 61 సంవత్సరాలు నిండుతాయి. రెండు మూలంగా రెండుకి లాభం లేదు. పైగా బరువు. నష్టము తప్పవు. అయినా ఎ. ఎమ్. సి కూడా రెండు

ఎంతటి అందమైన దుస్తులు ధరింపచేసినా దారిద్ర్యాన్ని మరుగు పుచ్చడం అసాధ్యం. కొట్టవచ్చినట్లు కనుపిస్తుంది.

చీనీ చీనాంబరాలతో నిమిత్తం అణుమాత్రం లేదు; చింకిపాతలలో చుట్టబెట్టినా "ఇది సిరిగల వారికి చెల్లును" అని చూసిన వారు అనకుండా ఉండలేరు.

మూడు భార్య అందగత్తె. ఉన్నంతలో మంచి బట్టలే కట్టుకొంది. పాదరక్షలు సైతం పేదరికాన్ని మరుగుపుచ్చగలవు.

అయితేనేమి?

వార్డు బాయిలుకూడా మూడుకు ఆమడ దూరంలో ఉండిపోయారు ఆ రెండు రోజులూ.

పాపం! ఆ రెండు రోజులూ మూడుకు తిండిలేదు. తినపించినా. తాగించినా ఇమడ్డంలేదు. వెంటనే వాంతి అయిపోతూ ఉంది.

మూడు భార్య తినగలదు, ఇముడ్చుకో

# ఆస్పత్రి కథలు

# రామరాజ్యంలో కాసువిలువ!

## తూలికా భూషణ్



ఆయుః ప్రమాణాన్ని తగ్గించలేకపోయింది.

రెండు బ్రతికింది. కొంతకాలమైనా బట్ట కట్టుతుంది.

రెండులో సగం వయసు కూడా లేదు మూడుకి. రెండుకి లేనివన్నీ ఉన్నాయి.

అయినా మూడు కేవలం రెండు రోజులలో ఎ. ఎమ్. సి సహాయంతో ఇట్టే మొదటి మెట్టు ఎక్కి ఇహలోకంతో సంబంధం తెంచుకొంది.

రెండును ఇంతకన్న ఘోరమైన బాధలు భరించడానికి సర్వేశ్వరుడు మిగిల్చి ఉంచాడేమో అన్న అనుమానం నాకు లేకపోలేదు.

విధి విధానం అంతే అని సరిపెట్టుకొందామంటే ఎంత ప్రయత్నించినా మూడు భార్యను విస్మరించడం సాధ్యం కావడం లేదు.

* * *

మూడు,రెండు సహజీవనం నెరపిన రెండవ రోజు మధ్యాహ్నం.

ఇప్పుడు మాత్రం విధి విధానం అంత అనడానికి నాకు ఆక్షేపణ లేదు—

గలదు. హరించుకోగలదు. తినడానికి మాత్రమే నోచుకోలేదు. నా భౌతిక కాయం నిలబెట్టడానికి ఉన్న ఆహార పదార్థాలలో నేను ఉదారంగా ఇవ్వగలవి బిస్కట్లు. నాకేమీ తినాలని లేదు. తినలేను. ఆయాసం తగ్గితే తినగలను. తింటే రవంత అయినా మందులు పనిచేసి ఆయాసం తగ్గుతుంది. పిచ్చికుదిరితే పెళ్ళి అవుతుంది. ఇవన్నీ పరస్పరమైన ధృవాలు.

రెండవ రోజు నిగ్రహించుకోలేకపోయాను.

దానికి తోడు మూడు భార్య నాదగ్గరికి తరచుగా వస్తూ భర్త పరిస్థితి వివరిస్తూ ఉండేది.

ఆలకిస్తూ ఉండే వాడిని.

అంతకన్న నేను చేయగలది ఏమున్నది గనక?


రెండవ రోజు మధ్యాహ్నం "బిస్కట్ పాకెట్ ఇస్తాను తీసుకో. అమ్మా" అన్నాను.

ఆ స్థితిలో ఎవరైనా. ఎంతటి వారయినా

ఎగిరి గంతు వేసి అందుకొందురు. కాని. ఆ పిల్ల అభిజాత్యం కలది.

"బిస్కట్లు కొనడానికి డబ్బు లేదు" అంది.

"అమ్మా (బేటీ) అని పిలుస్తూ వచ్చాను. కూతురను కొన్నాను. పైగా నేను తినలేనిది ఇస్తున్నాను. కూతురికి బిస్కట్లు అమ్మి డబ్బు చేసు కొనే కసాయివాడిలా కనుపిస్తున్నానా. అమ్మా ?!" అన్నాను. ఆ పిల్ల కళ్ళు నీళ్ళతో నిండాయి. బిస్కట్ పాకెట్ అందు కొంది.



* * *

నేను చాలాకాలం పత్రికలలో పనిచేశాను. దీర్ఘకాలం కొన్నిటికి బాధ్యత వహించాను. ఎప్పుడైనా ఏదైనా కూడబోతే నా చిరకాల మిత్రుడు సహచరుడు వెంకట్ అడిగేవాడు-

"ఏం చేస్తున్నారు?" అని.

"కూడిక" అనేవాణ్ణి.

"కూడిక చేతనైతే మన బ్రతుకు ఎందు కిలా తగులడుతుంది? (మన అంటే కేవలం నా బ్రతుకని వెంకట్ అభి ప్రాయం). అది ఇలా పారేయండి చేసి పెడతాను!" అనే వాడు.

వెంకట్ గణిత శాస్త్రంలో బి. ఎ. (ఆనర్సు).

చూశారా మరి? నాకు గణిత శాస్త్రంతో అంతో. ఇంతో సంబంధం లేకపోలేదు.

మరొక మిత్రుడు. చిరకాల సహచరుడు మాడభూషి కృష్ణస్వామిగారి మాటలలో చెప్పాలంటే - నా చేతిరాత గొప్పగా ఉంటుంది. నుదుటి రాత మాత్రం పూర్తిగా భ్రష్టం అయిపోయింది. ఇప్పుడు చూడండి మరొక ఈక్వేషన్ ఇస్తాను.

మూడు+రెండు=రాజభోగం. ఇంకా చెప్పాలంటే మహారాజ భోగం.

ఎమ్. ఎమ్. రెండులో అయిదు మహా రాజభోగి.

ఆ వార్డులో మూడు రోజులు పైగా గడి పాను.

అయిదును పరీక్షించిన వైద్యులు లేరు. పొమ్మన్నవారు లేరు. అయిదుకి ప్రదక్షిణం చేసి పోతూ ఉండేవారు.

అయితే అయిదుకి వచ్చిన నష్టమేమి?

వార్డులో ఉన్న మొత్తం స్టాఫ్-సిస్టర్సు. స్టూడెంట్ నర్సులు, వార్డు బాయిస్,ఆయాలు. తోటీలు- అందరూ అడుగులకు మడుగులు ఒత్తేవారు.

ఏమంటే- అతడొక సిస్టర్ తండ్రి!

ఎంతటి అదృష్టం; అక్కడివారు సమ కూర్చే ఆహార పదార్థాలు అయిదుకి ఏ మూల? ఇంటి వద్ద నుంచి ముప్పొద్దుల భార్య ప్రత్యేకంగా వండి తెచ్చి వడ్డించినవి సుష్టుగా తిని త్రేన్చేవాడు.

సిస్టర్ దయకోసం ప్రాకులాడే వారు. సరాసరి అతగాడి దగ్గరకి వచ్చి బరాబరులు తీర్చేవారు. ఆస్పత్రిలో ఏ వార్డులో అయినా నిజానికి రాజ్యం ఏలేది వైద్యులు కారు సిస్టర్సు!

నా చిన్నతనంలో మా మేనమామ అనే వాడు—

"నువ్వు తాసిల్దారు ఉద్యోగం చెయ్యి. అగ్నిహోత్రంలాంటి వాడివి. లంచం తీసుకోవు. దగ్గరికి రానివ్వవు. అదంతా నేను చూసుకుంటానులే" అని. అయిదు అనే మహారాజ భోగి రోగి కాదు. ఆస్పత్రిలో హక్కు వుంది. కనక చెకప్ (పరీక్ష) కోసం వచ్చాడు. ఆరునెలల కొక సారి కూతురు అయిన సిస్టర్ ఏ వార్డులో ఉంటే ఆ వార్డులో చేరి. చెకప్ చేయించు కొని, విశ్రాంతి తీసుకొని. స్వకీయమైన రోగ చరిత్ర సచిత్రముగా (ఎక్సరే) వివరించి. సుష్టుగా తిని తాగి. బలం పుంజుకొని, "ఫిర్ మిలేంగే" అని సవరి వారముగా దయచేస్తూ వుంటాడు! సిస్టర్ తండ్రి కనక ఎవరికీ తమలపాకు తొడిమ సైతం దక్షిణ ఇవ్వవలసిన అవసరం అయి దుకి లేదు. అహో అయిదూ! నీ భాగ్య మెంతని కొనియాడుదు!

* * *

మరొక ఈక్వేషన్ చెబుతాను. మూడు + పదకొండు (అంటే సంఖ్యా శాస్త్రంలో రెండు) = ప్రపంచం మాట నాకు తెలియదు, నేను చెప్పలేను కాని, ప్రభుత్వ ఆస్పత్రికి ఆధిపత్యం.

ఎ.ఎమ్ సి. వార్డుని సజీవులతో అయినా, విగత జీవులతో అయినా ఏదో విధంగా ఖాళీ చేయించాలనే దృఢ విశ్వాసంతో ఆరోజు వచ్చిన "రోష కషాయిత నేత్ర" వైద్య సత్తముడు ఒక్కరి విషయంలో ఓడిపోయాడు.

అది పదకొండు విషయంలో.

రెండుకి ఎదురుగా ఉన్నదే పదకొండు.


అయితే నేమి?

ఈ రెండిటికీ మధ్య ఉన్న దూరం ఒక రెవరూ కొలవలేనిది, అధిగమించ లేనిది.

రెండు (అంటే నేను) భౌతిక కాయం ఇంకా ఇహలోకంలో నిలిచి ఉండడానికి



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో శ్రీశ్రీ (1983)




ఒక విశేషమైన కారణం ఉంది.

"ఈ రెండు బతకడానికి ఇంతలేసి అప్పులిచ్చాం. మన కర్మ కాలి ఆ ఋణాలు తీర్చకుండా పోతే ఒక నష్టం. రెండు భౌతిక కాయానికి అంత్యసంస్కారం నిర్వర్తించే బాధ్యత కూడా మనమీద పడిందంటే— భగవంతుడా! అదెంత నష్టమో! అందుచేత కాపాడు తండ్రీ!!" అని ఎన్ని కొబ్బరి కాయలు కొట్టగా వాటి మొర ఆ దేవుడు ఆలకించాడో— నా భౌతికకాయం మొదటి మెట్టు అనే ఎ.ఎమ్.సి. దగ్గరే ఆగిపోయింది.

(సజీవంగా ఉన్న దానిని భౌతిక కాయమన వెల్లునా? ఆలోచించవలసిన విషయమే మరి.)

పదకొండు అలా కాదు.

స్వయంగా, స్వకీయమైన లావు-అతడి బరువు కూడా 250-300 పౌన్ల ప్రాంతంలో ఉంటుంది-తో బ్రతకగలడు; పదిమందిని బ్రతికించనూ గలడు.

ఆ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణాధికారులను చెప్పుచేతలలో ఉంచుకొనగలిగిన భాగ్యశాలి. కానేకాడు కాబోలు! పదకొండుకి బ్రతకాలనే కోరిక లేదు. ఆ మాటకు అతడి వారసులెవరికీ ఉన్నట్లు లేదు. పదకొండుకి పిల్లలు లేరు. భార్య ఉంది.

ఆ భార్యకు భర్తమీద అఖండమైన ప్రేమ ఉంది.

అయితే ఆమెకి ఆ కష్ట సమయంలో ఆదుకొనే పుణ్యాత్ములెవరూ పదకొండుని పరామర్శించ వచ్చినవారిలో కలికానికి కూడా కనుపించలేదు.

పదకొండు భార్యకు ఏమున్నా ఏమి లేక పోయినా లోకజ్ఞానం ఉంది.

అందుచేతనే ఎవరూ లేని క్షణాలలో— అలాంటివి చాలా అరుదు— జనాంతికంగా భార్యతో "నేను చచ్చిపోతున్నానని బాధపడడం లేదు నీ కోసం బాధ పడుతున్నాను. నేను చచ్చిపోయిన మరుక్షణం నీ బ్రతుకు కుక్కలు చింపిన విస్తరిలా తయారవుతుంది" అని పదకొండు అంటూంటే ఆమె భర్త నోరు మూసేసింది.

"మీ తమ్ముడి కంతా తెలుసు. అతను మంచివాడు. అతను చెప్పినట్లు వినండి. నాకు కొంతయినా సహాయం జరుగుతుంది. బాధపడకండి. విధి నిర్ణయానికి తలవంచి నిశ్చింతగా ఉండండి" అని భర్తకు హితవు బోధించి, తనకు లేని ధైర్యం నూరిపోయడానికి యథాశక్తి యత్నించింది.

ఆ తమ్ముడు — అతడి బరువు అన్నగారి ఎత్తుకు పై ఎత్తులో వుంటుంది — నా స్వల్పకాలానుభవంలో ఒక్కసారి మాత్రమే వదినగారికి భర్త ముఖం చూసే భాగ్యం కల్పించాడు.

వ్యవహార దక్షుడతడు.

కొడుకును తను లేని సమయాలలో పెద తండ్రికి అంగరక్షక దళాధిపతిగా నియమించాడు.

ఆ కొడుకును దత్తం చేసుకొని యావదాస్తి అతడికే కట్టబెట్టినట్లు రాతకోతలు-బ్రతికి ఉండగా అయితే అన్నగారి సంతకంతో, చచ్చిపోతే వేలిముద్ర సహాయంతో- పూర్తిచేయించి, అది కాజేయాలనే నిర్ణయంతో తన మంది మార్బలాన్ని ఎ. ఎమ్. సి.లో మోహరించి ఉంచాడు తమ్ముడు.

"....నేత్ర" వైద్యుడు మూడు తరవాత రెండు (నా) పని పట్టాడు. ఆ తరవాత పదకొండు సైన్యాన్ని చూశాడు. ఏమనుకొన్నాడో—మొదటి నియమ నిబంధనలు అమలుచేయించాలని సంకల్పించాడు.

"రోగి దగ్గర ఒక్కరికంటె ఉండరాదు. తతిమ్మావాళ్ళు వెంటనే బయటికి వెళ్ళిపోవా"లని ఆజ్ఞాపించాడు.

ఎ. ఎమ్. సి. దాదాపు ఖాళీ అయింది పదకొండు సేనా నివహం మినహాయించి.

ఆ అదను చూసి వదినగారిని బయటికి పంపించివేసి, మరింత పకడ్బందీగా వ్యూహం రచించి, పీట వేసుకొని కూర్చున్నాడు పదకొండు తమ్ముడు.

"బయటికి పొమ్మ"న్నాడు '....నేత్ర' వైద్యుడు.

"పో" నన్నాడు పదకొండు తమ్ముడు.

"ఎలా పోవో చూస్తా" నన్నాడు.... 'నేత్ర' వైద్యుడు.

'చూడ' మన్నాడు పదకొండు తమ్ముడు.

'పోలీసులచేత గెంటిస్తా' నన్నాడు.... 'నేత్ర' వైద్యుడు.

'ఏ పోలీసులు వస్తారో చూస్తా' నన్నాడు పదకొండు తమ్ముడు.

'....నేత్ర' వైద్యుడు బూట్లు టకటకలాడించుకొంటూ హుటాహుటి బయటకు వెళ్ళాడు.

పదకొండు తమ్ముడు సందేశం పంపి మరి కొంతమంది అంగరక్షకులను రప్పించాడు.

అయిదారు నిమిషాలలో.... 'నేత్ర' వైద్యుడు తిరిగివచ్చాడు.

తల వేలాడవేసుకొని వచ్చాడు.

పదకొండు వంక కన్నెత్తి చూడలేదు.

పదకొండు తమ్ముడు 'లేని' మీసం దువ్వి విజయగర్వంతో ఎ.ఎమ్.సి. అంతా ఒకసారి కలయజూసి, నవ్వి, అన్నగారి కావలా ఉద్యోగంలో పడ్డాడు.

'అహా! రామరాజ్యంలో కూడా డబ్బు విలువకు సాటి ఏదీ లేదుకదా!!' అని రెండు (నేను) తనలో తాను అబ్బురపడక చేయగలిగిందేమీ లేదు.

* * *

పదకొండు చావు బ్రతుకులలో ఉండగా పదకొండు తమ్ముడు తన కుమార రత్నానికి చేసిన హితోపదేశం గొప్పది. అది: "మీ దొడ్డమ్మ (లేక పెద్దమ్మ) ను చూడు. ప్రేమ ఎవరికి కావాలి? నువ్వు చేసే సేవ ఎవరికైనా పదిరూపాయలు పారవేస్తే నీకంటె బాగా చేస్తాడు. ప్రతివాడి కన్ను ఇప్పుడు నీమీద ఉంది. అందుచేత మీ పెద్దమ్మలాగానే "మృత్యుంజయా పాహి మృత్యుంజయా" అంటూ ఉండు. ఆస్తి చేతబడిన తరవాత ఎన్ని "చందమామ" లు అయినా చదువుకో. అడిగేవాడు ఉండడు. ఆస్తి చేజారిపోతే చిప్పే గతి. చెప్పినమాట వినకపోతే వీపు వలిచేస్తాను. జాగ్రత్త!"